# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 01 జూలై, 2025 | పేజీలు : 08


## పెండింగ్ ఉండొద్దు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భూ భారతి పోర్టల్‌లో సమస్యలను పరిష్కరించేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరకాస్తులను త్వరితగతిన పరిష్కరంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రెవెన్యూకు సంబంధించిన వివిధ అంశాలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవో, తహశిల్దార్‌లతో కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి దరఖాస్తును నిషితంగా పరిశీలించి సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సీఎం ప్రజావాణికి ప్రాధాన్యత ఇవ్వాలని, మండల స్థాయిలోనే సమస్యలను తొందరగా పరిష్కరిస్తే జిల్లాస్థాయిలో జరిగే గ్రీవెన్స్‌కి తక్కువ మంది వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

## సిగాచి పరిశ్రమలో సహాయక చర్యలు

# పర్యవేక్షించిన మంత్రి





### జిల్లాలో ఇలాంటి సంఘటన ప్రభావితం కాకుండా చర్యలు తీసుకోవాలి

### అధికార యంత్రాంగానికి మంత్రి ఆదేశం

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** భారీ పేలుడు తో అగ్ని ప్రమాదం సంబందించిన పాశమైలారం పారిశ్రామిక వాడ లోని సిగాచి పార్మా కంపెనీలు సోమ వారం జరిగిన ప్రమాద స్థలాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్‌రాజనర్సింహ సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను వేగవంతం చేశారు. సుమారు నాలుగు గంటల పాటు అక్కడే ఉండి ప్రమాదంలో క్షత్రగాత్రులను కార్మికులకు మెరుగైన వైద్య సేవలకోసం అంబెలెన్సెలో ప్రైవేటు ఆసుపత్రులకు తరలింపు చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని పరిశ్రమల శాఖ పైర్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారిని ఆదేశించారు. క్షతగ్రాతుల కుటుంబాలకు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదైర్య పడవద్దని భరసా ఇచ్చారు. ఈ సందర్బంగా కలెక్టరేట్లో క్షతగాత్రుల సహాయ చర్యల కోసం ప్రత్యేక కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 గంటల పాటు కంట్రోల్ రూమ్‌ల సిబ్బంది అందుబాటులో ఉంటారని క్షతగ్రాతుల సమస్యలు వెంటనే పరిష్కారం అయేలా చూడాలని మంత్రి దామోదర్‌రాజనర్సింహ కలెక్టర్ ను ఆదేశించారు. జరిగన ఘటన చాలా భాదకరమని, దురదృష్టకరమని మంత్రి దామోదర్ ఆవేదనను వ్యక్తం చేశారు. 3 అంతస్తుల భవనం కూలి పోయింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సుమారు 65 మంది ఘటన జరిగిన సమయంలో పనిలో ఉన్నారు. క్షతగాత్రులను ఆసుపత్రిలకు తరలించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నాం. వారికి పూర్తి చికిత్స అందించే భాద్యత మా ప్రభుత్వానిది ఇప్పటి వరకు 12 మంది చనిపోయినట్టుగా తెలుస్తొంది. ఇలాంటి పరిస్థితులో అందరం బాదితులకు అండగా ఉండాల్సిన బాద్యత మనందరిది.

**క్షత్రగాత్రులను పరామర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**

పాశమైలారం దుర్ఘటనలో గాయపడి దృవ ప్రణామ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగ్రాతులను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు. బాదిత పేషేంట్లు ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు మంత్రికి వివరించారు. బాదితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇందుకు అయ్యే ఖర్చు మొత్తన్ని ప్రభుత్వం వరిస్తుందని డాక్టర్లకు మంత్రి సూచించారు. ట్రీట్ మెంట్‌లో ఎటువంటి కాంప్రైమేజ్ ఉండోద్దని ఆదేశించారు. భాదితుల ఆరోగ్యం కుదుట పడే వరకు హాస్పిటల్స్‌లోనే ఉండి వారికి అవసరమైన వైద్య సహాయక సేవలు అందించాలని జిల్లా డిఎంహెచ్‌వోను ,ఇతర మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లను మంత్రి ఆదేశించారు. చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను హాస్పిటల్ వద్ద మంత్రి పరామర్శించి వారిని ఓదార్చారు. జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. భాదిత కుటుంబాలకు అండగా ఉంటామని వారికి మంత్రి భరోసా నిచ్చారు. చికిత్స అయ్యే వరకు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఎవరూ అందోళన చెందొద్దన్నారు. ఈ దుర్ఘటనలో గాయపడిన మృతి చెందిన వారి కుటుంబాలను అన్ని విదాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి




### సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులను గెలిపించుకొని సత్తా చాటాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఎల్లారెడ్డి పల్లి గ్రామం లో సిపిఐ మొగుళ్ళపల్లి 17వ మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మొగుళ్లపల్లి ప్రాంతంలో భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ బలంగా ఉంటుందని రాబోయే స్థానిక సంస్థల్లో అధిక సర్పంచులు గెలిపించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజల పక్షాన పార్టీ పనిచేస్తుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో లక్షల ఎకరాల భూములు పంచిన 100 సంవత్సరాల గణ చరిత్ర కలిగిందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పోరాడిన పార్టీ సిపిఐ అని కొనియాడారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని రాజ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పేరమాండ్ల రాజయ్య, సోతుకు ప్రవీణ్, మండల కార్యదర్శి నిమ్మల రాజయ్య, ఎండి నబి, సూద్ధ మల్లస్వామి,పసరగొండ మహేందర్, రేళ్ల సంపత్ కుమార్, గౌడ కనకయ్య, చంద్రమౌళి కొడారి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను

# అమలు చేస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఆర్థిక సంక్షోభం, అస్థిరతల మధ్య కూడా సంక్షేమ పథకాలను నిలకడగా అమలు చేస్తున్న ప్రజా సంకల్పానికి నిదర్శనంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఒక కీలక ఘట్టాన్ని ఆవిష్కరించింది. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 800 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ గుండు సుధారాణి, నగర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ "గత పాలకుల భాద్యతారహిత పాలన వల్ల ఆర్థికంగా దెబ్బతిన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మాత్రం తడబడలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి పేద కుటుంబానికి మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని. ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3,500 ఇళ్లను కేటాయించగా, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కఠినమైనదై ఉన్నా ఇప్పటివరకు 2,000 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. మిగిలిన అర్హులు తమ వివరాలతో ప్రజాప్రతినిధులను లేదా సంబంధిత అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు ద్వారా తమ కుటుంబానికి గౌరవమైన జీవితం ప్రారంభమవుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్లు, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ రవీందర్, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజావాణి వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తెలిపారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పయ్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వినతులు పెండింగ్ లో ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. నేటి ప్రజావాణి లో స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ 26 హెల్త్ సానిటేషన్ 14 ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)13 టౌన్ ప్లానింగ 49 మంచినీటి సరఫరా హార్టికల్చర్ 01 మొత్తం 109 ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సిఎంహెచ్ఓ డా॥ రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్, లింగం ఇంచార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ హెచ్ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డా॥ రాజేష్, హెచ్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## శాకంభరీ నవరాత్ర మహోత్సవములు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04ః00 లకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి విరోధిని గాను షోడశీ క్రమాన్ని అనుసరించి వహ్నివాసిని గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. విరోధిని నిత్య అమ్మవారు భక్తులకు శత్రు విజయము కలిగించును. వహ్నివాసిని కర్మఫలప్రాప్తి కలిగించుటయేగాక ఐశ్వర్యాభివృద్ధి కల్గించునని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి వసతి, ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, శ్రీమతి నార్ల సుగుణ గారు మరియు ఈఓ శ్రీమతి శేషుభారతి పర్యవేక్షించారు. శ్రీ మాతా మరియు లలితాంబికా సేవా సమితి వారి ఆధ్వర్యవములో వరంగల్ మహానగరం లోని కాజీపేట, హనుమకొండ, వరంగల్లోని పలు ప్రాంతాలకు చెందిన నారీమణులు ఆషాఢ శు॥ పంచమిని పురస్కరించుకొని వందలాదిగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి సారె సమర్పించారు. ఈ రోజు పంచమి తిథి కావడంతో పంచమీ పంచభూతేషి పంచ తన్మాత్రసాయికా అని లలితా సహస్రనామ ప్రమాణం, పంచభూతములకు ఈ జగన్మాతయే అధినాయకి, ఈ రోజు అమ్మవారికి సారె సమర్పించడవం వల్ల పంచభూతములకు ప్రీతి కలిగి ప్రకృతి సమతౌల్యం కలిగి ఉండి ప్రాణి కోటి సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని ముత్తయిదువులు అమ్మవారికి సారె సమర్పిస్తారని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో మట్వాడ సిఐ గోపి తదితరులున్నారు.



## ఘనంగా పాకాల మహిళా బ్యాంక్ 24 వార్షిక మహాసభ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణం లోని పాకాల మహిళా బ్యాంక్ రూ. 25.50 లక్షల లాభం అర్జించిందని పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి తెలిపారు. శాంతినగర్ లోని మహిళా బ్యాంక్ కార్యాలయంలో 24 వార్షిక మహాసభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాక్స్ సొసైటీ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ 202425 సంవత్సరానికి గాను డిపాజిట్లు రెండు కోట్ల పైగా ఉన్నట్లు తెలిపారు. 2000 సంవత్సరంలో ప్రారంభమైన మహిళ బ్యాంక్ 236 సంఘాలు, బృందాలతో ఆర్థిక అభివృద్ధి దిశలో ముందుకు కొనసాగుతున్నట్లు తెలిపారు. 3000 పైచిలుకుల సభ్యులు గల సంఘంలో పాడి గేదె రుణాలు, వ్యాపార రుణాలతో పాటు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాక్స్ కోశాధికారి ఇమ్మడి పద్మ, డైరెక్టర్ గొర్రె రాధ, గండు శ్రీదేవి, గాధగోని నిర్మల, రాపాక మాణిక్యం, మండల పద్మ, దేవులపల్లి వాణి, గోడిశాల వనజ, బొమ్మగాని మంజుల, గోడిశాల రజిత , పాల్గొన్నారు.

## విశ్వకర్మలకు ఆర్థిక తోడ్పాటునందించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** విశ్వకర్మలకు ఆర్థిక తోడ్పాటునందించాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ మియపురం అన్నారు. సోమవారం ప్రజావాణి లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర సత్య శారదకు నర్సంపేట విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ పట్టణ సంఘం అధ్యక్షులు కాశీవోజ్యుల బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు కలవచర్ల సుధాకర్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగావిశ్వకర్మలు కుల వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు, మారుతున్న సామాజిక పరిస్థితులు, శరవేగంగా విస్తరిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో పోటీ పడలేక, అత్యాధునిక యంత్ర పరికరాలను సమకూర్చుకునే ఆర్థిక స్తోమత లేకపోవడం వాళ్ళ ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని, కొండత ఆశతో ఉన్నత విద్యా నభ్యసించిన యువత కూడా ఆశించిన విధంగా ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు లేక కార్పొరేట్ సంస్థలతో పోటీపడలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ పట్టణ సంఘం సహాయ కార్యదర్శి కిస్తోజు రమేష్, సతీష్, కిస్తోజు సాంబమూర్తి,పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ కొండా సురేఖ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఎన్నికల నియమాలకి విరుద్ధంగా రూ.70 కోట్లు ఖర్చు చేసి తన సతీమణి కొండా సురేఖను గెలిపించానని భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని ఎన్నికల కమిషన్ కొండ సురేఖ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వరంగల్ ఓసిటీ క్యాంప్ కార్యాలయం నుంచి సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆదివారం వరంగల్లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న కొండా మురళీధర్ రావు తన భార్య కొండా సురేఖ గెలుపు కొరకు 16 ఎకరాలు భూమి అమ్మి 70 కోట్లు ఖర్చు చేశానని సమావేశంలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. 2023 ఎన్నికల అఫిడవిట్లో తన పేరు మీద ఒక ఎకరం, తన భర్త కొండా మురళి పేరున 13.31 ఎకరాలు ఉన్నాయని వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రస్తుత రాష్ట్ర మంత్రి కొండ సురేఖ పొందుపరిచారని, కొండా మురళి 2025 జూన్ 28న ఆదివారం వరంగల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడినప్పుడు ప్రస్తుతం తనకు 500 ఎకరాల భూమి ఉందని 16 ఎకరాలమ్మి రూ. 70 కోట్లు ఖర్చు చేశానని చెప్పారని, కొండా మురళి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు సమర్పిస్తానని చెప్పారు. ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి సురేఖ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతామన్నారు అడ్డదారిలో వరంగల్ తూర్పు నుంచి గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కొండ సురేఖ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలుసుకున్నాం చదువులమ్మ తల్లి నీడలో అంటూ.. 33 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక్క దగ్గర కలుసుకొన్నారు 1992 సంవత్సరం లో 10 వ తరగతి అరవింద విద్యాలయంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ పూర్వ విద్యార్థులు చిన్న నాటి స్కూల్ డ్రెస్ లతో 50 మంది పాల్గొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, ఉత్సాహంగా నృత్యాలు చేసి ఉల్లాసంగా గడిపారు. ఉద్యోగ, వ్యాపారారీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఇతరదేశాల నుంచి ఐర్లాండ్, లండన్,అమెరికా బ్రెహెయిన్ నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పై కలుసుకొని ఒకరినొకరు గుర్తు చేసుకొని ఆలింగనం చేసుకొని తన్మయత్వంలో మునిగి తేలి భావోద్వేగబరితంగా గడిపి తమ స్నేహాన్ని ఆత్మీయతను చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు ఆటపాటలు అందరిని అలరించాయి. పాఠశాలలో విద్యాబోధన చేసిన ఆ నాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయులు చంద్ర దేవ్,కుమార స్వామి, సలీం,కుమార్ నాగేశ్వర్ రావు, శ్రీరామరావు, ఫజల్ లక్ష్మి నారాయణ,మహ్మద్ వీరాస్వామి ఇతర దేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు తో పాటు ఇతర ప్రాంతాలలో సెటిల్ అయిన ఓం ప్రకాష్, జంగా ఉష శ్రీ, కృష్ణ వేణి స్వామి నిరంజన్ సౌజన్య లు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన వినతుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రం లోని ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 దరఖాస్తులు అందాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలు వ్యక్తపరిచిన సమస్యలను సున్నితంగా తీసుకుని, పెండింగ్లో ఉంచకుండా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చిన దరఖాస్తుల విషయంలో కూడా తగిన చర్యలు తీసుకొని తక్షణ నివేదికలు పంపించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై దరఖాస్తు దారులకు సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను తెలియచేయాలని ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు పరిష్కరించడమేనని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రికసమ్మెను విజయవంతం చేయాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ అన్నారు. వరంగల్ పట్టణంలోని మండి బజారులో గల ఆల్ షాప్స్, మర్చంట్ షాపుల యాజమాన్యాలు, గుమస్తా, వర్కర్స్ అందరూ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని సమ్మె నోటీసలను అందించారు. ఆల్ షాప్స్ గుమస్తాస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గున్నాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నారు. అలాగే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని ఈ లేబర్ కోడ్లో పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ ప్రయోజనాల లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకు ఈ నాలుగు లేబర్ కోర్డును తెచ్చిందన్నారు. ఈ కోడ్ వలన కార్మిక వర్గం కోల్పోయే హక్కులు కనీస వేతనం నిర్ణయించడానికి ఒక ప్రతిపాదికగా ఈ కోడ్లో లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహబూబ్ పాషా, మండి బజార్ మర్చంట్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం ఏ రహీం, కార్యదర్శి రఘురాం, ఏజాజ్ కల్ కాజ, కోశాధికారి జాకీర్, ఉపాధ్యక్షులు ఆరిఫ్, ముద్దన్, సాదిక్ ,రహీం, అద్వాన్, హలీం, నజీమ్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్ కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ చివరి వరకు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిపే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఇంకెప్పుడు ఒత్తిడి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా ఎలా అమలు చేస్తారన్నారు. శాసనసభ, శాసనమండలిలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై బిల్లులు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి అనేక నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగావ్యవహరించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలోని బీసీ సంఘాల నేతలతో అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామన్న ముఖ్యమంత్రి మాట మరిచారని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్రంలోని బిజెపి మంత్రులు, ఎంపీలు మౌన వ్రతం విడనాడి కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించకపోతే తగిన గుణపాఠం తప్పదన్నారు.

# సారా విక్రయదారుడికి రూ.30వేలు జరిమానా

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: సారా విక్రయదారుడికి రూ.30వేలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ జి.చిరంజీవి తెలిపారు. ఆయన కథనం ప్రకారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ మండలం లేకుల తండాకు చెందిన మాలోత్ బాబు గతంలో సారా తయారు చేసి రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి డోర్నకల్ తహసీల్దారు ముందు బైండోవర్ చేయడం జరిగింది. అతను తిరిగి సారాయి విక్రయిస్తూ పట్టుబడడంతో మాలోత్ బాబుపై కేసు నమోదు చేసి తహసీల్దారు ముందు హాజరు పర్చగా తహసీల్దారు అతనికి రూ.30వేలు జరిమానా విధించారు.ఈ జరిమానా సదరు సారా విక్రయదారుడు సోమవారం చెల్లించినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

# రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక

ప్రజాపక్షం/మరిపెడ: ఈనెల 24న మహబూబాబాద్ ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికల్లో మరిపెడకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఇఓ అనితాదేవి తెలిపారు. 202526విద్యా సంవత్సరంలో హకీంపేట, కరీంనగర్,ఆదిలాబాద్‌లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌లో 4వ తరగతిలో ప్రవేశాలకు బాలబాలికలకు ఎంపికలు జరిగాయి. ఈ పోటీల్లో మరిపెడ మండలం నుండి హాజరైన 13మందిలో ముగ్గురు విద్యార్థులు బి.శ్రావణి, ఎం.సాత్విక్ నాయక్, బి.ఆముక్తమాల్యద రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు జూలై 2న రాష్ట్ర స్థాయి పోటీలకు హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో హాజరవుతారని ఎంఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలతో హెచ్‌ఎం అనంతరావు, పాఠశాల స్టాఫ్ సెక్రెటరి బయగాని రామ్మోహన్, ఫిజికల్ డైరెక్టర్ రాజకుమారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రిపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన రాష్ట్ర ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్

ప్రజాపక్షం/మల్హర్ : సోమవారం మండల కేంద్రమైన తాడిచర్లలో పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్, డీసీసీ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆయనను వైద్యులకు చూపించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. దూపు బహుజన వాదంతో పుట్ట మధు కులాల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు. ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే వేల కోట్లు సంపాదించాడని విమర్శించారు. తమ నాయకుడు చేసిన అభివృద్ధి పై చర్చకు తాము సిద్ధమని ఎప్పుడైనా, ఎక్కడికైనా వస్తామని సవాల్ విసిరారు. మల్హర్ మండలానికి పుట్ట మధు చేసిందేమి లేదన్నారు. మరోసారి మంత్రి పై అరరహిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మండలానికి వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్,మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య,జంపయ్య, జంగిడి శ్రీనివాస్, బానోత్ కిషన్, రాహుల్, డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతులకు గొప్ప అవకాశం

ప్రజాపక్షం/హసన్‌పర్తి: ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు డైరెక్టర్ రవి తెలిపారు. అర్హులు వరంగల్ రూరల్, హన్మకొండ, భూపాలపల్లి, జనగామ, ములుగు, మహబూబాబాద్ జిల్లాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. కాగా అభ్యర్థుల వయో పరిమితి 18 నుంచి 45 ఏళ్లు ఉండాలి. తెలుగులో చదవడం రాయడం వచ్చి ఉండాలి. చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు అర్హులు కాదు. తెలుపు రేషన్ కార్డు లేదా ఉపాధి హామీ కార్డు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 4 పాస్‌పోర్టు సైజు ఫోటోలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలను తీసుకొని ఎస్‌బిఐ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంస్కృతి విహార్ టీటీడీసీ, హసన్‌పర్తి నందు ఈనెల 8 లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ 7 నుంచి ఉమెన్స్ టైలర్, బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్స్. శిక్షణా కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పిస్తారన్నారు. కోర్సుకు సంబంధించిన మెటీరియల్ ఉచితంగా ఇస్తారన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ ఇవ్వబడును. మరిన్ని వివరాలకు 9704056522, 9849307873, 6281260878, 9949108934 నంబర్లకు సంప్రదించాలన్నారు. కాగా మున్సిపాలిటీ నివాస ప్రాంత అభ్యర్థులు అనర్హులు.

# మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: హైదరాబాద్ లోని మహా టీవీ ఆఫీస్ పై బిఆర్ఎస్ దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని జిల్లా జర్నలిస్ట్ లు ఖండించారు. సోమవారం మహా న్యూస్ కార్యక్రమంపై దాడి చేయడాన్నివ్యతిరేకిస్తూ కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, సమాజ హితం కోసం వార్తలు ప్రసారం చేసే జర్నలిస్ట్ లకు హక్కు ఉంటుందని,అలాంటప్పుడు మీకు ఇబ్బంది కలిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి కానీ, ఇలా గుండాయిజం చేస్తూ మారణాయుదాలతో మహాటీవీ ఆఫీసుపైకి వెళ్లి దాడిచేయడం సరైనది కాదని మండి పడ్డారు. ఇది కేవలం మహా టివి సంస్థపై జరిగిన దాడి కాదని,ప్రజల స్వేచ్ఛను హరించడమేనని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిజం వ్యవస్థని పటిష్టం చేయడం కోసం కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు.వెంటనే దాడికి పాల్పడిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతరం ఈ ఘటన పై జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దేవ సతీష్, క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్, మంతెన సమ్మయ్య, సామల శ్రీనివాస్, చెరుకుసుధాకర్, తడక సుధాకర్, శేకర్ నాని, రడపాక రమేష్, తిక్క ప్రవీన్, సత్యనారాయన, నరేందర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# 9న సార్వత్రిక సమ్మె

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఏరియా కేటికే 6గని లో ఫిట్ సెక్రెటరీ పి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ సెక్రెటరీ




కొరిమి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, సింగరేణిలో 44 కార్మిక హక్కులను నాలుగు కోడలు విభజించిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 9న దేశ వ్యాప్త సమ్మెకు పిలువ పిలుపునివ్వడం జరిగిందని, ఒక్కరోజు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికు లకు పిలుపునిచ్చారు. అదే విధంగా సింగరేణి సి అండ్ ఎండి తో ఇటీవల నిర్వహించిన స్ట్రక్చర్ మీటింగ్ లో హామీలను వెంటనే సర్క్యులర్ జారీ చేసి, ఇచ్చిన ప్రతి హామీని యాజమాన్యం నెరవేర్చాలని రాజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ సభ్యులు నూకల చంద్రమౌళి, అడిషనల్ ఫిట్ సెక్రెటరీ గోవర్ధన్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ రాంబాబు, గణేష్, బాలాజీ, బ్రహ్మచారి, శ్రీనివాస్,చంద్రయ్య, వెంకటస్వామి, నవీన్, షిఫ్ట్ ఇన్చార్జీలు హనుమంతు, కనకయ్య, రాంబాబు, శ్రీధర్, శ్రీనివాస్, వీరు, మైన్స్, సేఫ్టీ కమిటి సభ్యులు ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ప్రజాపక్షం/మల్హర్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుత దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్నా తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చకుండా జాప్యం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల కాలం పాటు తమ వృత్తులను, వ్యాపారాలను పక్కన పెట్టి నేడు ఆర్థికంగా శారీరకంగా నష్ట పోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ నియమించి ఝార్ఖండ్ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు పెన్షన్లు, బస్సు, ట్రైన్, హెల్త్ కార్డులు తదితర వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శాంతియుత దీక్షా శిబిరానికి బిజెపి మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, ప్రధాన కార్యదర్శి బండారి శంకరయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, బడితెల వెంకటస్వామి, కొండ సారయ్య, చొప్పరి రాజు, ముద్రవేణి కిష్టయ్య, గద్దం సమ్మక్క, బండారి యశోద, జంగిరి పద్మ,అక్కల రాజేశ్వరి, మద్దెల విజయ, మీనుగు నాగేష్, తోకల గట్టయ్య, ఆకుల సదానందం, రేకుంట్ల గోవర్ధన్, చల్ల మొండి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని ఎస్‌పికి వినతి

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: అక్రమంగా భూమిని కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు సర్దార్ పాష సోమవారం ములుగు ఎస్‌పికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద నిరుద్యోగి అయినా నా భూమిని ములుగు మాజీ ఎంపిపి భర్త తన పేరున భూమి లేకున్నా కూడా తన భూమిని కబ్జా చేసి బినామీల ద్వారా నా భూమిలో కంచెలు వేసుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని జిల్లా ఎస్‌పి, తహసీల్దారు, జిల్లా న్యాయమూర్తి ఇచ్చిన రిపోర్ట్‌తో పాటు అన్ని ఆధారాలు ఉన్నాయని న్యాయం చేయాలని కోరారు. సర్వే నెంబర్ 1208/ఎ గల భూమిని ఆక్రమించి అక్రమ ముఠా అద్దాలు పేదవాడి భూములను కబ్జా చేస్తున్నట్లు సర్దార్ పాష తెలిపారు. ఇకనైనా ములుగులో ఇలాంటి వాళ్ల చేయకుండా అధికారులు చూడాలని నిరుపేద కుటుంబానికి చెందిన కొంత మంది ప్రజలు అలాగే ఈ అక్రమ ముఠా నర్సంపేట ఏసిబి వలలో చిక్కినట్లు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించని ప్రజావాణి అవసరమా?

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పది సంవత్సరాల ఆరు, ఏడు, రాష్ట్రంలో ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ప్రజల సమస్యలు తీర్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. కానీ ఇన్ని సంవత్సరాలుగా ప్రజావాణి కార్యక్రమం జరిగినప్పటికీ జిల్లాలో అనేక మంది ప్రజలు వారి సమస్యలపై దరఖాస్తులు చేసుకున్న ఇప్పటి వరకు కూడా కొంత మంది సమస్యలు పూర్తి కావడం లేదని సమాచారం. జిల్లా నలుమూలల నుండి బస్సు చార్జీలు ఇంకా వేరే ఖర్చులతో ప్రజావాణికి హాజరై ప్రజావాణిలో ప్రజలకు సమస్యలు గురించి దరఖాస్తులు అందజేస్తుంటారు. వారి సమస్యలు తీర్చకుండా గాని ఖర్చులు మాత్రం తప్పడం లేదని జిల్లా ప్రజలు వాపోతున్నారు. దరఖాస్తు చేసుకోవడమే కానీ సమస్యను తీరేది ఎప్పుడో అని ప్రజలు అంటున్నారు. ప్రజావాణి నడిచినప్పటికి ప్రజల సమస్యలు తీర్చినప్పుడే ప్రజావాణి పెట్టాలని లేకుంటే ప్రజావాణి రద్దు చేస్తే ప్రజల ఖర్చులు సైతం తప్పుతాయని ప్రజలు అనుకుంటున్నారు.

# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటేషన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: జిల్లాలో నేషన్ స్టూడెంట్స్ పర్యావరణపోటీ(ఎన్‌ఎస్‌పిసి2025 పోస్టర్ మహబూబాబాద్ జిల్లా విద్యాశాకాధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాలనుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం ఎంతో అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యవర్థాలు వేరు చేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటు అవ్వాలని ఆయన అన్నారు. ఈ పోటీని హరిత్, దవే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయని, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వశాఖల సహకారంలో ఎన్‌జిసి ఈ పోటీలను నిర్వహిస్తోందని డిఇఓ తెలిపారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల చేస్తామన్నారు. పోటీ ఐదు విభాగాల్లో ఉంటుందని, 1 నుంచి 5వ తరగతి వరకూ, 6నుండి 8వ తరగతి వరకూ,9వ తరగతి నుండి 12వ తరగతి వరకూ, డిగ్రీ, పిజి, పరిశోధన విద్యార్థులు, ఇతరులు, సాధారణ పౌరులు ఈ పోటీల్లోపాల్గొనడానికి ఎలాంటి రిజిష్టేషన్ ఫీజు అవసరం లేదన్నారు. ఈ కర్యాక్రమంలో డిసిఈ బి.అప్పారావు, జిల్లా జాతీయ హరితదళం(ఎన్‌జిసి) కోఆర్డినేటర్ డాక్టర్ వి.గురునాథ రావు, జిసిడిఓ విజయకుమారి, ఎఎన్ఇ సంతోష్ పాల్గొన్నారు.

# ఒప్పందం ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించండి

ప్రజాపక్షం/మల్హర్: బొగ్గు నిక్షేపాలను వెలికి తీసేందుకు భూములు కోల్పోయిన రైతులకు ఒప్పందం ప్రకారం వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాశిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసరపు రవి, ప్రధాన కార్యదర్శి తాండ్ర సంతోష్, జీవనాధారమైన వ్యవసాయ భూములను కోల్పోవడంతో ఉపాధికి దూరమై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ సమయంలో తాడిచెర్ల గ్రామ రైతు కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం అవకాశాన్ని కల్పిస్తామని అప్పటి జెన్కో అధికారులు హామీ ఇచ్చారని దానిని ఇప్పుడు నెరవేర్చాలని జెన్కో సిఈ ప్రకాష్ కు కలసి వినతిపత్రాన్ని అందించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/జనగామ టౌన్: తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ నైపుణ్యాలను పెంపొందించడానికి హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది కావున నిరుద్యోగ యువతీ యువకులు వచ్చే నెల 12వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి బి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన ధృవపత్రాలను కార్యాలయంలో వచ్చేనెల 14వ తేదీలోగా అందించాలన్నారు.

## విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్‌పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్ డ్రగ్ అవేర్‌నెస్ అండ్ వెల్‌నెస్ నావిగేషన్ ఫర్ ఎ డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీం 2025 గురించి పెంబర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ అమ్మేవారు విద్యార్థులను టార్గెట్ చేస్తున్నారని కావున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగరాణి, ఉపాధ్యాయులు, పీఎల్‌వీలు శేఖర్, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాపక్షం/రాయపర్తి: తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎనగందుల శ్యామ్ అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అమరవీరుల స్థూపం వద్ద శాంతియుత దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు ఒక్కొక్కరికి ఇంటిస్థలం తోపాటు, జార్ఖండ్ తరహాలో రూ.25వేల పెన్షన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లాల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షులు పంతులు నాయక్, గుంశావలి, సహాయ కార్యదర్శి తేజ, సంతోష్, రవి, బికు నాయక్, సెవిలాల్, లక్ష్మణ్, నయిమ్, యాకయ్య, ఎల్లయ్య, కొమురయ్య, నారాయణ, దేవేందర్, శ్రీను నాయక్, చందు, రవీందర్, వెంకన్న, పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలను తనిఖీ

ప్రజాపక్షం/రాయపర్తి: వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీస్ ప్రైవేట్ పాఠశాలను వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఇంచార్జి ఎంఈవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పరపతి సంఘాలతో అన్ని విధాలా అభివృద్ధి




ప్రజాపక్షం / హనుమకొండ టౌన్ : నేటి రోజుల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి పరపతి సంఘాల ఎంతో మేలు చేస్తాయని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరపతి సంఘం చీఫ్ అడ్వైజర్ కొండ నరేందర్ గౌడ్ తెలిపారు. సోమవారం హనుమకొండలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరపతి సంఘం 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ పరపతి సంఘాలు సభ్యుల వ్యక్తిగత నమ్మకంతో ఎటువంటి గ్యారెంటీ లేకుండా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. రుణాలు తీసుకున్న వారు గడువు ప్రకారం చెల్లిస్తే పరపతి సంఘాలు ఆర్థికంగా మరింత బలపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరపతి సంఘం అధ్యక్షుడు అంబాల సూర్యనారాయణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సంఘం కొనసాగుతుందని, ప్రస్తుతం ఇందులో 219 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ సంఘంలో ఒక కోటి 30 లక్షలు ఉన్నాయని చెప్పారు. ఈ సంఘం తో పాటు కౌండిన్య మ్యూచువల్ ఎయిడ్ కోపరేటివ్ సొసైటీ 2016 లో స్థాపించామని చెప్పారు. ఈ రెండు సంఘాలలో దాదాపు 479 మంది సభ్యులు ఉన్నారని, వారి సహకారంతో సంఘం ముందుకెళుతుందని చెప్పారు. సంఘం సభ్యుల సంక్షేమంతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ సంఘం కృషి చేస్తుందని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘంలో 219 సభ్యులు, కౌండిన్య మ్యూచువల్ ఎయిడ్ సొసైటీలో 260 మంది ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల మధుసూదన్, కంకటి సాగర్, బూడిద ప్రభాకర్, కోల ప్రతాప్, మోడం రఘు, నాయుడు సురేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మీడియా సమస్యలపై పోరాడుదాం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : డిజిటల్ మీడియా అని చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని, నేటి డిజిటల్ కాలంలో అన్ని పత్రికలు సోషల్ మీడియా ప్లాట్‌ఫాంనే ఆశ్రయిస్తున్నాయని వరంగల్ డిజిటల్ మీడియా ఎడిటర్లు అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్ల సమావేశం వరంగల్ వాయిస్ ఎడిటర్ గద్దం కేశవమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ పేపర్లకు రాజకీయంగా, ప్రభుత్వ అధికారుల నుంచి రావాల్సిన గుర్తింపుపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనం ఉన్నది ఆశించే స్థాయిలోకాదని, శాసించే స్థాయిలో ఉన్నామన్నారు. అన్ని పత్రికల్లా డిజిటల్ పత్రికలు కూడా ప్రభుత్వ, రాజకీయ, ప్రజ సమస్యలపై కథనాలు ఇస్తున్నాయని చెప్పారు. అనంతరం ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్ సంఘానికి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం సలహాదారులుగా నేటి ధాత్రి ఎడిటర్ కట్ట రాఘవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజును ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వరంగల్ వాయిస్ ఎడిటర్ గద్దం కేశవమూర్తి, ఉపాధ్యక్షులుగా స్పాట్ వాయిస్ ఎడిటర్ చేలిక రాజేంద్రప్రసాద్, అక్షరశక్తి ఎడిటర్ పల్లె రవివంశీమోహన్, ఘంటారావం ఎడిటర్ బొల్లెపల్లి. కిషన్, ప్రధాన కార్యదర్శిగా అక్షరదర్బార్ ఎడిటర్ వేముల రాజేశ్వర్ రావు, సహాయ కార్యదర్శులుగా జననిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్, మన కలం ఎడిటర్ సుంకరనేని నర్సయ్య,పెంచాల రాజును ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ గా ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి

ప్రజాపక్షం/వరంగల్ లీగల్ : హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ గా సీనియర్ న్యాయవాది ఎడవల్లి సత్యనారాయణరెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. వీరు హనుమకొండ జిల్లాలోని భూసంస్కరణల ప్రత్యేక కోర్టు, మొదటి అదనపు జిల్లా కోర్టులో ప్రభుత్వం తరఫున సివిల్ కేసులను వాదిస్తారని పేర్కొన్నారు. ఈ బాధ్యతల్లో వీరు మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారన్నారు. హనుమకొండ పట్టణానికి చెందిన న్యాయవాది సత్యనారాయణ రెడ్డి గత 35 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. జిల్లాలోని సీనియర్ క్రిమినల్ లాయర్ అర్వన పల్లి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా తన వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించిన సత్యనారాయణ రెడ్డి గతంలోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గానూ, నాలుగవ అదనపు ఫాస్ట్ ట్రాక్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గానూ తన సేవలు అందించారు. తన నియామకానికి సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్లీడర్ కె నర్సింహారావు, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పులి సత్యనారాయణ, కొత్త రవికుమార్, వరంగల్ బార్ అధ్యక్ష, కార్యదర్శులు వలస సుధీర్ కుమార్, రమాకాంత్, సీనియర్ న్యాయవాదులు గుడిమల్ల రవికుమార్, ముద్దసాని సహోదర్ రెడ్డి, వై శ్యామ్ సుందర్ రెడ్డి, మంగినపల్లి సదాశివుడు, బి వి శ్రీపతిరావు, ఎస్ మధుసూదన్ రెడ్డి, వలీఉల్లా ఖాద్రి తదితరులు అభినందించారు.

## 2,3,4 తేదీలల్లో 72 గంటల బంద్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : హనుమకొండ రాంనగర్ లోని గీతాంజలి డిగ్రీ కాలేజీలో కాకతీయ యూనివర్సిటీ ప్రైవేట్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జులై 2,3,4 తేదీలల్లో చేపట్టిన 72 గంటల బంద్ పోస్టర్ ఆవిష్కరణ సోమవారం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు ఎంబర్స్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అన్నారు. అంతేగాక డిగ్రీ పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని, ఇందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనిమ చూస్తున్నాయని అందులోని భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెయుపిఎంఎ అసోసియేషన్ సెక్రటరీ వేణుమాధవ్, గీతాంజలి డిగ్రీ కాలేజ్ సభ్యులు గోలి వెంకట్, కవిష్మమహిళ డిగ్రీ కాలేజ్, హైక కృష్ణమోహన్ కాకతీయ మహిళా డిగ్రీ కాలేజ్, రాజేందర్ రెడ్డి సిటీ మహిళా డిగ్రీ కాలేజ్, జాగృతి మహిళా డిగ్రీ కాలేజ్ తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ మాతృశ్రీ డిగ్రీ కాలేజ్ తదితర కాలేజీల యజమాన్యాలు, పిడిఎస్ యూ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి: ఎంపిడిఓ

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: ప్రభుత్వ శాఖలో పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని ఎంపీడీవో సుమన్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ సూపరింటెంట్ గట్టు శ్రీనివాస్ పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, తహశీల్దార్ శంకరయ్య, డీటీ అనిల్‌బాబు హాజరై సూపరింటెంట్ శ్రీనివాస్ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ శాఖల ఉద్యోగులు, పంచాయితీరాజ్ శాఖ ఉద్యోగులు శ్రీనివాస్‌ని శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు.

## ఉపాధ్యాయురాలి సస్పెన్షన్ అహేతుకం: టిఎస్‌యుటిఎఫ్


ప్రజాపక్షం/జఫర్‌గఢ్: ప్రయోగాత్మకంగా విద్యార్థులకు జీవశాస్త్రం బోధించే క్రమంలో జంతువు మెదడును ప్రదర్శిస్తూ వివరించిన యాలాల జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయిని ఖాసీం బీని సస్పెన్షన్ చేయడం అహేతుకమైందని వారిని తక్షణమే విధులలోకి తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ డిమాండ్ చేవారు. సోమవారం టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని వడ్డేగూడెం మోడల్ స్కూల్‌ను వారు సందర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి భానుప్రకాశ్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, కందుల శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజం, సభ్యులు శ్రీనివాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## లాయర్స్ యూనియన్ సమావేశం



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా సమావేశాన్ని సోమవారం జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న అడ్వకేట్ గాజుల రవీందర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, జాతీయ కౌన్సిల్ నంబర్ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ నూతన చట్టాలు వచ్చిన తర్వాత అడ్వకేట్లపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటమే కాదు, న్యాయవాద వృత్తిలో న్యాయవాదులు రాణించే విధంగా చర్చలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఐలు జిల్లా కన్వీనింగ్ కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది. జిల్లా కన్వీనర్ బద్రీనాథ్, అమృతరావు, వినయ్‌కుమార్,గణేష్, కమిటీ సభ్యులు సంపత్, శ్రీనివాస్, శ్రీనివాస్‌నాయక్, రాగూర్ ప్రసాద్, సందీప్‌లను ఎన్నుకోవడం జరిగింది.

## ఎమ్మెల్యే పల్లాని పరామర్శించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఇటీవల ప్రమాదానికి గురై శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సోమవారం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## బేస్ లైన్ పరీక్ష ఫలితాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



ప్రజాపక్షం/కొండపాకః పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ పరీక్ష ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య తెలిపారు.కుకునూరుపల్లి మండలంలోని రామునిపల్లి, బొబ్బాయిపల్లి ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా బేస్ లైన్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు.గుణాత్మక విద్యను అందించి మరింత నమోదు పెరిగేలా కృషి చేయాలని తెలిపారు.అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యా సంవత్సరంలో చేయాల్సిన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అశ్విని, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పప్పు దినుసుల పంటలతో అధిక లాభాలు



ప్రజాపక్షం/కొండపాకః పంట విస్తీర్ణం పెంపుతో పాటు పప్పు దినుసుల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు.కొండపాక మండలం దుద్దెడ రైతు వేదికలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి రాధిక ఆధ్వర్యంలో కంది విత్తనాల చిరు సంచుల పంపిణీ చేశారు.జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద కంది విత్తనాలు చిరు సంచులు ఎల్ ఆర్ జి41 రకం విత్తనాలను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పప్పు దినుసులు పంట విస్తీర్ణం గణనీయంగా పెంచాలని ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ కేంద్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయన్నారు.పంట విస్తీర్ణం పెంపుతో పాటు పప్పు దినుసుల సాగు ద్వారా లాభాలు పొందాలని అలాగే ప్రధాన పంటగా లేదా అంతర పంటగా సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణ, ఏఎంసీ వైస్ ఛైర్మన్ బట్ట పర్శరాములు, పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు, వసరి లింగారావు, మల్లికార్జున్, కొయ్యడ వెంకటేశం, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

## వానాకాలం పంటలపై అవగాహన ఉండాలి

ప్రజాపక్షం/శివ్వంపేట : మండల కేంద్రమైన శివ్వంపేట రైతువేధిలో వానాఆలం పంటలపై రైతులకు సోమవారం వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సాపూర్ గంగమల్లు పాల్గొని నారుమడిలో తీసుకోవాల్సిన మెళుకువల గురించి పంటలయాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఏఈఓలువెన్నెల,భవాని, మౌనిక రైతులు ఉన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం



ప్రజాపక్షం/ కొండాపూర్ : కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్ సుమన్‌ను, సబ్ ఇన్స్‌పెక్టర్ కె. సోమేశ్వరిని వెన్నెముక గాయ వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి షఫి అహ్మద్ సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ పి. ప్రావీన సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ ఎంకటేష్ మర్యాదపూర్వకగా సోమవారం నాడు కలిసారు. ఈ సందర్భంగా ఎస్‌సిఐఎటీ తరపున నూతన అధికారులకు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ సుమన్ కుమార్ మాట్లాడుతూ వీల్ చైర్ వినియోగదారలతో పాటు పోలీసు స్టేషన్ కు వచ్చే వికలాంగులకు అనుగుణంగా ఉండేందుకు ర్యాంపు ఏర్పాటు చేస్తామని ఇచ్చారు. కొండాపూర్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు పోలీస్ శాఖతో పూర్తి సహకారం అందిస్తామని షఫీ అహ్మద్ ఈ సందర్భంగా తెలియజేశారు. నూతన సిఐ,ఎస్సైలు కొండాపూర్ ప్రాంతంలో తమ సేవలను సమర్థవంతంగా అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## త్వరితగతిన ప్రజావాణి అర్జీలు పరిష్కారం

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే పిర్యాదులకు ప్రాదాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఆర్జీలు అందాయని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. పిడి హౌసింగ్ 8, ఆర్‌సిఓ 3,ఎంప్లాయిమెంట్ 3, ఎంపిడిఓ 1, మున్సిపాలిటీ , 7, రెవెన్యూ 23,డిఆర్డిఓ 3 మొత్తం 48 అందాయని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు అధికారులకు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. వచ్చిన ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు.

## ప్రజావాణికి గైర్హాజరైన అధికారులపై మండిపాటు

### సంజాయిషీ కోరిన కలెక్టర్ హైమావతి

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రతి ఆర్జీని పరిష్కరించి శనివారం ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిసిలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్. అబ్దుల్ హమీద్‌లతో కలసి కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఉదయం 930 గంటల నుండి 1030 గంటల వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారం. పెండింగ్ వివరాలు శాఖల ద్వారా సమీక్షించి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమంపై సదభిబప్రాయం కలిగేల అధికారులతో ఇప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులుపరిష్కారం పెండింగ్ వివరాలు శాఖల వారిగా సమీక్షించి జిల్లాలో ప్రజలకు ప్రజావాణి కార్యక్రమంపై సదాభిప్రాయం కలిగేలా అధికారులకు, వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి అయా వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఒకవేళ అయా సమస్యలను మీ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను ఆర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. సమీక్షకు హాజరుకాని జిల్లా అధికారుల నుండి సంజాయిషి కోరాలని కలెక్టరేట్‌లో ఏఓ ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై 189 దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో జిలా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కేసుల పరిశోధనలో శిక్షల శాతం పెంచాలి



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కేసుల్లో శిక్షల శాతం పెంచాలని.. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ అన్నారు. ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయని పూర్తి స్థాయిలో విచారణ జరిపి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిపి అనురాధ సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సిపి అధికారులతో సమీక్షించారు. గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై మరింత నిఘా పెంచి గంజాయి రహిత జిల్లాగా కృషిచేయాలన్నారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్‌పై దృష్టి సారించి నేరాలను తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబధిత డిపార్టుమెంట్ అధికారులతో కలసి జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పగలు, రాత్రి దొంగతనాలపై , పాత నేరస్తులపై నిఘా ఉంచి కేసులు ఛేదించాలన్నారు. క్రైమ్ ప్రో ఏరియాపై నిఘా మరింత పెంచాలన్నారు. పిర్యాదుదాలులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. సైబర్ నేరాలపై వచ్చే దరఖాస్తులను ప్రతిరోజు మానిటరింగ్ చేసి బాధితులకు రిఫండ్ వచ్చే విధంగా ప్రాసెస్ చేయాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుపై గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేసుల పరిష్కరించటంల నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సిపి సూచించారు. ఈసమావేశంలో ఆడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, ఏసిపిలు రవీందర్‌రెడ్డి,నర్సింహులుజ,ఒ సదానందం, ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : ధూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నేత జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్‌తో కలసి ఉత్సవ కమిటీ నిర్వాహకులు భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు, జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ... హిందు ధర్మ స్థాపన కోసం అవిశ్రాంత కృషిచేసి, భవాణిమాత ఆశీర్వాదంతో హైందవ రాజ్యాన్ని స్థాపించిన వీరుడు ఛత్రపతి శివాజీ చక్రవర్తి అని అన్నారు. అలాంటి గోప్ప వ్యక్తి విగ్రంహ ఎర్పాటుకు కృషిచేస్తున్న శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ సభ్యులను చెట్కూరి కమలాకర్ యాదవ్ అభినందించారు. ఏర్పటులో తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గిరి కరుణ, తిరుపతి యాదవ్, బిఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాగులపల్లి కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారం సాగర్ గౌడ్, బిజెపి నాయకులు ఐలేని మహిపాల్ గౌడ్, నీల సత్యనారాయణ,ఆయా కులసంఘాల నాయకులు గ్రామస్థులు పాల్గోన్నారు.

## మ్యాథమోటిక్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు

ప్రజాపక్షం/బెజ్జంకి: మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ గణిత శాస్రం బోధించుటకు పోస్ట్ ఖాళీగా ఉందని ప్రిన్స్‌పల్ మాలోత్ సంగీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలవారు పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎమ్మెస్సీ, బీఈడి, టెట్టులో ఉత్తీర్ణులైన వారు తమ బయోడేటా జిరాక్సులు జతపరచి దరఖాస్తు ఆదర్శ పాఠశాలలో అందించాలని తెలిపారు.అదేవిధంగా 6,7 తరగతులల్లో 50 సీట్లు,9,10 తరగతులల్లో 16 సీట్లు,ఇంటర్ ఎంపిసి,బైపిసిలో 50 సీట్లు ఖాళీగా ఉన్నయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పప్పు ధాన్యాల సాగుపై దృష్టి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: వరి,పత్తి బదులు పప్పు ధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అన్నారు. పప్పు ధాన్యాలుఉసాగు చేసే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడిపై విత్తనాలను సరఫరాచేస్తుందని తెలిపారు. సోమవారం జగదేవ్‌పూర్‌లో రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదలకు ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా మిషన్ పప్పు దినుసులు 2025 పథకంలో భాగంగా రైతులకు రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు. వంద శాతం రాయితీపై ఎల్‌ఆర్‌జి 52 రకం కంది విత్తనాలను మండలంలోని ఆయా గ్రామాల రైతులకు అందజేశారు. కంది పంట సాగులో మెలకువలను ఎప్పటికప్పుడు అందించేందుకు మండల వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ వసంతరావు, ఎఈఒలు సమత, ఖాలీల్, కృష్ణమూర్తి,సాయి, ప్రసన్న, నాయకులు కరుణాకర్, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, బట్టు సుధాకర్‌రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇళ్ల పనులు పూర్తి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: ఇందిర్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం జగదేవ్‌పూర్, గొల్లపల్లి, మునిగడప గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి దశల వారిగా ఇందిర్మ ఇళ్లు మంజూరి చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి కృతనిచ్ఛయంతో ఉన్నారని తెలిపారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు అధికారులు సూచించిన విధానంలోనే ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. ఇళ్లు మంజూరైన వారంత సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.

## 12 సెల్ ఫోన్ల రికవరీ బాధితులకు అందజేత



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఇటీవల పోగొట్టుకున్న 12 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఎవరైనా సెల్ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. ఇప్పటివరకు 283 సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అయితే సిఈఐఆర్ వెబ్సైట్ ద్వారా వీటిని రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. కాగా పాపన్నపేట ఎస్సై రికవరీ పై ప్రత్యేక దృష్టి సారించి పోగొట్టుకున్న సెల్ఫోన్లను పెద్ద ఎత్తున రికవరీ చేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నందిగామలో పౌర హక్కుల దినోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సోమవారం తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో కుల వివక్షత చూపరాదని, అంటరానితనం, గుళ్ళల్లో ప్రవేశం, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతిని వీడని ఆడాలని సూచించారు. కులం పేరుతో మాట్లాడిన దూషించినట్లయితే 100 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, వార్డెన్ శ్రీనివాస్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్జీల స్వీకరణ

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** జిల్లా అధికారులు ప్రజా సమస్యలు తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓపిడి శ్రీనివాసరావు లతో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ప్రజల నుండి

# చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కనీసం పంచాయతీ ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం నడుస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ, నిరసన, ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బి ఆర్ ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల నిధులు విడుదల చేసి గ్రామాల పరిశుభ్రత పచ్చదనం కోసం చెత్త సేకరణకు ట్రాక్టర్లను, నీటి కోసం ట్యాంకర్లను, ఆహ్లాదం కోసం హరితహారం, పచ్చదనం కోసం ప్రకృతి వనం గత ప్రభుత్వం ట్రాక్టర్లను పంచాయతీలకు అందిస్తే నేడు దాంట్లో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడితే దాన్ని అర్థం చేసుకోకుండా వక్రీకరించి పాలన అనుభవం లేకుండా కాంగ్రెస్ నాయకులు ఇష్టారితిగా మాట్లాడడం విడ్డూరమన్నారు. గ్రామంలో చెత్త పేరుకుపోయిందని గ్రామస్తులు మాజీ మంత్రికి కి విన్నవిస్తే అది జీర్ణించుకోలేక పంచాయతీ కార్యదర్శి కి మెమో ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. కి మే పంచాయతీలను నడపలేక కార్యదర్శులు, ఇన్చార్జీలు అప్పుల పాలయ్యారని నేడు దిక్కు తోచని స్థితిలో వారున్నారని అన్నారు. నాడు కెసిఆర్ నిరుపేదలు దర్జాగా ఉండాలని ఉద్దేశంతో విలాసవంతమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కుబడిగా అగ్గిపెట్టెలా ఉండే ఇండ్లను నిర్మిస్తుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. వెంటనే గ్రామాలలో ట్రాక్టర్లను పునరుద్ధరించి చిత్త సేకరణ చేపట్టాలని, పేరుకుపోయిన మురికి కాలువల చెత్తాచెదారం తొలగించాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. పెంచిన పింఛన్ తులం బంగారం గృహ జ్యోతి పూర్తిస్థాయిలో రుణమాఫీ మహిళలకు స్కూటీ ఇలా ఎన్నో పథకాలకు ఎగనామం పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి ,అమర్ సింగ్ రాథోడ్, సారా కిషోర్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి, బండ సాయ గౌడ్, ఎల్లం, సంజీవ్, సత్తయ్య మనోహర్ రెడ్డి ,కాంతారావు,పురుషోత్తం, శ్యాంసుందర్రావు, సుధాకర్, దూద్యా నాయక్, నర్సింలు, యువ నాయకులు పోల నవీన్ కుమార్, గొల్ల రవి, మంగలపర్తి సందీప్ ,బెస్త అనిల్ కుమార్, నాయకులు సంజీవ్, మాణిక్య రెడ్డి, శంకర్, శేఖర్, మధు గౌడ్, సత్యనారాయణ రెడ్డి, గౌ రెడ్డి సంతోష్ గౌడ్, మర్రి శ్రీను సోషల్ మీడియా కోఆర్డినేటర్ సార ప్రతాప్ గౌడ్, రవి సాగర్, శంకర్ నాయక్, వెంకన్న, నాయకులు కుత్బుద్దీన్, యదుల్, పోచ గౌడ్, రాయగిరి గౌడ్, మాధవరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. ఈ మేరకు నిజాంపేట మండలం కేంద్రంగా ఎస్టీ, బీసీ హాస్టల్ సందర్శించారు. వారు మాట్లాడుతూ. విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న హాస్టల్ విద్యార్థులకు కనీసం నోట్ బుక్స్ అందలేవని ఆయన అన్నారు. ఈ సమస్య జిల్లా వ్యాప్తంగా వుందని మండిపడ్డారు పెట్టెలు, గ్లాసులు, దుపట్లు, రాలేవని అన్నారు. జిల్లాలో ఏ హాస్టల్స్ వెళ్లిన ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే అన్నట్లు సమస్యలు పేరుకపోయాయని అన్నారు. విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు కూడా రాలేదని అన్నారు. కావున జిల్లా అధికారులు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. యు ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు అభిలాష్ పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్




**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధిః** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు (జులై 1వతేది నుండి31వరకు) జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల ముందస్తు అనుమతి లేనిది. సంగారెడ్డి జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిధులు ధర్నాలు , రాస్తారోకోలు ,నిరసనలు ,ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్ సభలు సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాధనాన్ని నష్టం కలిగించే ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠినచర్యలు తీసుకోవడం జరగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు.

## చంద్రప్ప కుటుంబానికి సాయం

**ప్రజాపక్షం/రేగోడ్ః** రేగోడ్ గ్రామానికి చెందిన చంద్రప్ప ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన చంద్రప్ప కుంటుంబానికి సోమవారం రాజనర్సిహ ఫౌండేషన్ త్రిష దామోదర్ ఆర్థిక సహయం అందజేశారు చంద్రప్ప కుంటుంబానికి అన్ని విధాలగా ఆదుకుంటామని త్రిష దామోదర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ చోటు మియా వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా మల్లికార్జున్ కృష్ణ నాగప్ప దశరథ్ ఉపేంద్ర తదితరులు ఉన్నారు..

## పౌర హక్కుల దినోత్సవంపై అవగాహన



**ప్రజాపక్షం/రేగోడ్ః** మండల లో ని కోత్యాల్ పల్లి గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ దత్తారెడ్డి ఎస్త్సె పోచయ్య మాట్లాడుతూ రెండు గ్లాసుల పద్దతి వివక్షల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఫిరోజ్ పోరం అద్యక్షులు నాగిరెడ్డి మాజీ సర్పంచ్ రవీందర్ నర్సింలు తదితరులు ఉన్నారు .

## చౌదర్పల్లిలో ఘనంగా బోనాలు

**ప్రజాపక్షం/రేగోడ్ః** మండలంలోని చౌదర్పల్లి బోనాల పండుగ ఘనంగా జరిగింది. పోతురాజు విన్యాసాలతో శివసత్తుల పూనాకాలతో దుర్గమ్మ దేవికి గోవిందా అంటూ ఘనంగా బోనాల పండుగను తీశారు. ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల పండుగను చౌదర్పల్లి గ్రామంలో మూడు రోజులపాటు గ్రామదేవతలైన పోచమ్మ దుర్గమ్మ ఎల్లమ్మ దేవి లకు బోనాలను తీస్తాన్నారు. వైభవంగా జరిగాయి శివసత్తుల భవిష్యవాణిలో చెప్పారు. ఆదివారం నుంచి బుధవారం వరకు గ్రామంలో పండుగ వాతివరణంలో ఉంటుందని గ్రామస్తులు తెలిపారు..

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో బిజెపి నాయకులు మనోహరాబాద్ మాజీ సర్పంచ్ సంద ఐలయ్య యాదవ్ తన అనుచరులతో కలిసి, అలాగే బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మనోహరాబాద్ మండలంలోని రామయ్య పల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి ల ఆధ్వర్యంలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు సత్తిరెడ్డి, వెంకటేష్ యాదవ్, రవి యాదవ్, సాయిబాబా, రాములు, ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి లకు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, యూత్ మండల వైస్ అధ్యక్షుడు యాదగిరి యాదవ్, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల మాజీ డైరెక్టర్ కిష్టయ్య మృతి బాధాకరం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధి లోని పాత లింగయిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త కిష్టయ్య మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కిష్టయ్య గుండెపోటుతో మృతిచెందారని తెలిసి వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కిష్టయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటనీ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ డి.వేణు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహాన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావా

## కలెక్టర్ కార్యాలయం ముట్టడి

రైతు భరోసా డబ్బులు ఇప్పించాలని డిమాండ్

ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** 9వ ప్యాకేజ్ పైప్‌లైన్ పనుల్లో భాగంగా భూమి పట్టాలు కోల్పోయిన రైతులకు తిరిగి పట్టాలు ఇప్పించాలని రైతులు ప్రజా సంఘాల నాయకులతో కలిసి సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ రైతుల పోరాటం ఫలితంగా భూమి పట్టాలు తిరిగి అధికారులు ఆన్‌లైన్‌లో ఎక్కించారని, అలాగే నిలిచిపోయిన రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించి, రైతు భరోసా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవలకు దక్కిన నిజమైన గౌరవం



**ప్రజాపక్షం/–సుల్తానాబాద్ :** లయన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నిస్వార్థ సేవలకు నిజమైన గౌరవం దక్కింది. లయన్స్ క్లబ్ ప్రతినిధిగా తాను అందించిన విశిష్ట సేవలకు అరుదైన గౌరవం లభించింది. లయన్స్ క్లబ్బులో చురుకుగా పాల్గొంటూ లయన్ సేవలతో పాటు మనసున్న మహారాజుగా అనేక సందర్భాల్లో నిరుపేదలకు, తోటి మిత్రులకు ఆపద సమయంలో అప్పన్న హస్తం అందిస్తూ ముందు కు వెళుతున్న లయన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి గ్లోబల్ లీడర్ షిప్ కోఆర్డినేటర్ గ తాను చేసిన విజయవంతమైన లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలకు గాను, లయన్స్ డిస్ట్రిక్ట్ 320 జి గవర్నర్ఎన్‌వీ రావు ఉత్తమ ప్రశంసా పురస్కారాన్ని అందించారు. ప్రవీణ్ మాట్లాడుతూ అవార్డు తన భాధ్యతను మరింత పెంచిందని భవిష్యత్తు లో ప్రజల తో పాటు సమాజానికి ఉపయోగ పడే సేవలను ఎల్లవేళలా సేవలు అందిస్తానని అన్నారు. సేవా భావంతో ముందుకు వెళుతున్న మిట్టపల్లి ని పలువురు అభినందించారు.

## ఎక్సైజ్ భవన్ నూతన కార్యవర్గానికి టిఎన్‌జిఒఎస్‌ల అభినందనలు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లోని ఎక్సైజ్ భవన్ సెక్రటరీగా ఎన్నికైన పులి నగేష్ గౌడ్, ట్రెజరర్‌గా పట్టెం శ్రీనివాస్‌లు పదవీ బాధ్యలు చేపట్టిన సందర్భంగా సోమవారం టిఎన్‌జిఒఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, టిజివోస్ జిల్లా అధ్యక్షుడు కాళీచరణ్, కార్యదర్శి అరవింద్, కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ పి.శ్రీనివాస్ రావు, ఇతర నాయకులు కలిసి వారికి శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం ఎక్సైజ్ ఉద్యోగి జనగాని యుగంధర్ రచించిన 'ఇదేమి యుద్ధం' పుస్తకాన్ని పద్నాలుగు బాషల ప్రావీణులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా.నలిమెల భాస్కర్ ఇటీవలే కరీంనగర్ ఫిల్మ్ భవన్ వేదికగా ఆవిష్కరించగా తాజాగా ఉద్యోగ సంఘాల నాయకుల సమక్షంలో మరోసారి పుస్తకాన్ని ఆవిష్కరించారు. నేటి సమకాలీన పరిస్థితులు, వాటి స్థితిగతులపై తెలిపిన చైతన్యవంతమైన దీపికగా పుస్తకాన్ని కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్, నవాబ్, కిషన్, సుధాకర్ గౌడ్, టిఎన్‌జిఒఎస్ రాష్ట్ర నాయకులు, రాగి శ్రీనివాస్, హర్మీందర్‌సింగ్, ప్రభాకర్ రెడ్డి, రాజేష్ భరద్వాజ్, రమేష్ గౌడ్, కిరణ్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ చిరంజీవి, ఇతర ఉద్యోగులు, సిబ్బంది బి.కుమార్, జి.రవి, కుమార్ యాదవ్, కమలాకర్‌లు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల 48 గంటల బంద్ పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెండింగ్‌లో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 3,4 తేదీల్లో నిర్వహించే 48 గంటల విద్యా సంస్థల బంద్ జయప్రదం కోరుతూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవరణలో బంద్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి. డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు నరేష్ రత్న మాట్లాడుతూ తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయని కారణంగా విద్యార్థులు విద్యా భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడుతున్నదన్నారు. ఫండ్స్ రిలీజ్ చేయని కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థలు సైతం విద్యార్థుల నుండి ముందస్తు ఫీజులు వసూలు చేసే స్థాయికి విద్యా వ్యవస్థ దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యా శాఖకి మంత్రిగా ముఖ్యమంత్రి ఉన్నపటికీ సమస్యలకు నిలయంగా విద్యా రంగం మారిపోవడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వ అధినేత విద్యా శాఖ పట్లచిత్తశుద్ధి తో పనిచేస్తే సమస్యలు ఎందుకు పునరావృతం అవుతాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలు నిధులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర మంత్రులు మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పెద్దపల్లి జిల్లా నాయకులు మౌనిక,రజిత,శారద, లావణ్య, చరణ్య, రమాదేవి,దేవకీ, రమ్య, మనీషా, రాణి, కవిత, శైలజ, రమ్య, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన డిఆర్‌డిఎ ఎపిఒ బాలయ్య



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి జిల్లా కార్యాలయంలో ఎపిఓ బాధ్యతలు నిర్వహించి సోమవారం రోజున పదవీ విరమణ పొందిన బాలయ్యకి జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదికారి రఘువరణ్ శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఏ రఘువరన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన జీవితంలో తప్పనిసరిగా విరమణ అనేది తప్పనిసరి అని, బాలయ్య తన విధి నిర్వహణ చక్కగా నిర్వహించారని ఇక తన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. అనంతరం బాలయ్య దంపతులను సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్నేహితులు శాలువాల జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఎపిడీ సునీత, జిల్లా డిఆర్‌డిఏ, సెర్ప్, ఈజీయస్ అధికారులు, సిబ్బంది, కరీంనగర్, సిరిసిల్ల కి చెందిన సహ ఉద్యోగులు, జిల్లా ఎపిఎంల యూనియన్ అధ్యక్షులు చక్రవర్తి, సి.సి.ల యూనియన్ అధ్యక్షులు మెట్టు. దాస్, యం. ఎస్. సి.సి ల జిల్లా అధ్యక్షురాలు బాలే. మరియా, పలువురు డి.పి.యం.లు, ఎపియంలు, సి.సి.లు, సెర్ప్, ఈజీయస్ సిబ్బంది, ఇతర శాఖ సిబ్బంది, జిల్లా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి పార్టీ మండల అధ్యక్షుడిగా రమేష్



**ప్రజాపక్షం/శంకరపట్నం:** తెలంగాణ జనసమితి పార్టీ శంక రపట్నం మండల అధ్యక్షునిగా నెలవేణి రమేష్‌ను నియ మించినట్లు జిల్లా కన్వీనర్ మోరె గణేష్ తెలిపారు. ఈ సంద ర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ జనసమితి విద్యార్థి విభా గం, యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి నెలవేణి రమేష్‌కు అవకాశం కల్పించాల్సిందిగా ముక్కెర రాజు సూచన మేరకు ఎమ్మెల్సీ, తెలంగాణ జనసమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. మున్ముందు ప్రజా సమస్యల పట్ల, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. నెలవేణి రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసినందుకు ప్రొఫెసర్ కోదండరాం,ముక్కెరరాజు,మోరె గణేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రౌటీషీటర్స్ నేర ప్రవర్తన మార్చుకోవాలి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** రౌటీషీటర్స్ నేర ప్రవర్తన మార్చుకుని సత్ప్రవర్తనతో మెలగాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని కేశవపట్నం ఎస్సై శేఖర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం కేశవపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలని సూచించారు. శాంతిభద్రతలకు, ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైండోవర్ చేస్తామని తెలిపారు. బైండోవర్ కాలంలో ఏదైనా నేరానికి పాల్పడితే జరిమానాతో పాటుగా జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు.

## స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపికైన విద్యార్థులు



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపికలలో మండల కేంద్రంలోని పిఎంశ్రీఎం పిపిఎస్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం ఉదయలక్ష్మి తెలిపారు. జిల్లా స్థాయి ఈవెంట్లో ఆర్ అక్షిత, జె హృతిక శ్రీ, బి సిల్వరాజ్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచి హకీంపేట, హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో సీట్లు సంపాదించారని అన్నారు.

## వనమహోత్సవం

**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఆవరణలో కోనేరు దగ్గర సోమవారం వనమహోత్సవంలో భాగంగా వివిధ రకముల మొక్కలను ఆలయ ఈవో వి.అనూష నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, మాజీ ధర్మకర్త వాసం శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ బోనాల కవితల పోటీలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయమైన బోనాల ఉత్సవాల సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్యం పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సావాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయి బోనాల కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, మద్దెల సరోజన, లక్కారాజు, శ్రీలక్ష్మీ, కటుకం కవిత ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల విశిష్టతను తెలుపుతూ 2530పంక్తుల కవితను అయిత అనిత 8985348424, లక్కరాజు శ్రీలక్ష్మీ 9789728413 వాట్సాప్ నంబర్‌లకు జూలై 5వ తేదీలోగా పంపవలసిందిగా తెలిపారు.

## పిసిఆర్ ఫౌండేషన్ తరఫున విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**ప్రజాపక్షం /జన్నారం:**జన్నారం మండలం గాంధీనగర్ లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. సోమవారం పిసిఆర్ (పూర్ణచందర్ రావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా 30 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశామని తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారికి ప్రోత్సాహంగా నిలిచేలా ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్, మూల భాస్కర్ గౌడ్, షార్ఫొద్దీన్, దుర్గం తిరుపతి, స్కూల్ హెడ్ మాస్టర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాపక్షం/జన్నారం:**జన్నారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తోట లచ్చన్నను క్లబ్ ప్రెసిడెంట్‌గా, ఎర్ర ప్రవీణ్‌ను క్లబ్ సెక్రటరీగా, కామెరా ప్రేమ్ సాగర్‌ను ట్రెజరర్‌గా, రామడుగుల రమేష్ రావును క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ మోర బద్రిశం, జోన్ చైర్‌పర్సన్ కస్తూరి సతీష్ కుమార్, క్యాబినెట్ సభ్యులు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జక్కు భూమేష్, అంజిత్ రావు, లయన్స్ క్లబ్ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను 24 గంటల్లో రికవరి



**ప్రజాపక్షం/కేరమేరి:**పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో 24 గంటల్లో గుర్తించి యజమానులకు అప్పగిస్తున్నామని ఎస్ఐ మధుకర్ తెలిపారు. సోమవారం కేరమేరి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవల రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సాంకేతిక సహాయంతో వాటిని గుర్తించి స్వాధీనం చేసుకొని యజమానులకు అప్పగించడం జరిగిందన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తే ఫోన్‌ను గుర్తించడం సులువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాల పేరుతో పేదలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర నాయకులు రఘునాథ్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:**ఇళ్ల పట్టాల విషయమై కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తోందని బిజెపి రాష్ట్ర నాయకుడు వెరబెల్లి రఘునాథ్ విమర్శించారు. సోమవారం శ్రీరాంపూర్ లోని సింగరేణి జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా పట్టాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని విస్మరించి, పట్టాలు ఇవ్వకుండా పేదలను మరోసారి మోసం చేస్తోంది అని అన్నారు. ఇండ్ల కోసం పోరాడే ప్రజలను "ఇందిరమ్మ ఇళ్లు" పేరుతో తప్పుదోవ పట్టించడం బాధాకరమని విమర్శించారు. 18 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ పట్టాల పంపిణీపై స్పష్టత ఇవ్వలేదని మండిపడ్డారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల పట్టాలు అందించేవరకు బిజెపి పోరాటం కొనసాగిస్తుందని ప్రకటించారు. ఈ ధర్నాలో జిల్లా బిజెపి అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, సత్రం రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, పబ్బతనేని కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, మిట్టపల్లి మొగిలి, పానుగంటి మధు, పట్టి వెంకట కృష్ణ, కవెంకటేష్, కర్రె లచ్చన్న, రాజ్ కుమార్, ఆకుల నరేందర్, శ్రీనివాస్, కర్ణ శ్రీనివాస్, రవి, కొంతం మహేందర్, తిరుపతి పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులను జిల్లాలోనే సర్దుబాటు చేయాలి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**గత సంవత్సరం రెగ్యులర్ అధ్యాపకుల నియామకంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తు డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులను జిల్లాలోనే సర్దుబాటు చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కళ్యాణిని కోరారు. ఉపాధి కోల్పోయిన అధ్యాపకులు సోమవారం డిఐఇఓను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ ను అతిథి అధ్యాపకుల సమస్యపై కలిసామన్నారు. రానున్న రోజుల్లో అయ్యే ఖాళీలలో అతిథి అధ్యాపకులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా విద్యార్థులు ఉన్న కళాశాలల్లో భర్తీ చేసే అవకాశం ఉందని, అయితే జిల్లాలో 41 మంది అధ్యాపకులు ఉపాధి కోల్పోయారని, వీరిని జిల్లాలోనే తిరిగి సర్దుబాటు చేయాలని కోరారు. భర్తీ చేసే క్రమంలో సీనియార్టీని ప్రాతిపదికగా తీసుకున్నట్లయితే, సీనియర్లకు ప్రాధాన్యత లభిస్తుందని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె స్పందిస్తూ కమిషనర్, ప్రభుత్వ ఉత్తర్వులను ఆధారంగా చేసుకుని అతిథి అధ్యాపకులను తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్, మారుతి, రాంబాబు, సత్యనారాయణ, రాజన్న, సుశీల్,లక్ష్మి పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం / మందమర్రి :**మందమర్రి ఏరియాలో సుదీర్ఘకాలంగా సేవలందించిన సింగరేణి అధికారులు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన వీడ్కోలు సభలో జనరల్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి అనివార్యం. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. సోమవారం జి.ఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ దేవేందర్ ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సభలో ఈ అండ్ ఎం ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, జి.ఎం పి.ఏ ప్రసాద్, జూనియర్ ఆఫీసర్ బుచ్చయ్యలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ పటేల్, జి.ఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీ గీతిక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యురియాను అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో పాత్రికేయులతో మాట్లాడుతూ వాంకిడి మండలం కమాన గ్రామంలోని హాక ఫార్మా కేంద్రానికి వచ్చిన యూరియాను రైతులకు ఒక బస్తా చొప్పున రూ. 360లకు విక్రయించారని ఆరోపించారు. అదేవిధంగా మండలంలోని రైతులకు హాక ద్వారా ఇవ్వాల్సిన యురియాను ఇతర ప్రైవేట్ దుకాణం దారులకు ఇవ్వడంతో రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు హాక ఫార్మకేంద్రం, అధిక ధరలకు విక్రయిస్తున్న ట్రేడర్స్ లైసెన్స్‌ను రద్దు చేసి వారిపై తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతిపత్రం అందజేశారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో వైద్య శిబిరం




**ప్రజాపక్షం/జమ్మికుంట:**వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి ఆరోగ్య సమస్యలున్న 23 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై వివరిస్తూ జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ హేమలత, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జె.రామ్‌సింగ్, డాక్టర్ శ్రీధరచారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఎఎన్ఎం రజిత, ఆశా కార్యకర్త రహిమా సుల్తానా, విధ్యార్థులున్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కొరకై సబ్ కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం /బాన్సువాడ :**బాన్సువాడ రిజిస్టర్డ్ ప్రెస్‌క్లబ్ సభ్యులుగా ఉండి పాత్రికేయులుగా విధులు నిర్వహిస్తున్న వారికి ఇండ్ల స్తలాలను కేటాయించాలని కోరుతు ప్రెస్‌క్లబ్ సభ్యులు సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రవిందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జపాల పాండురంగ శర్మ, ఉపాధ్యక్షులు చిదుర శివకుమార్, సీనియర్ పాత్రికేయులు వీరప్ప, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

**ప్రజాపక్షం/మంచిర్యాల:**మంచిర్యాల ముల్కలలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. జూన్ 29న నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ మీట్‌లో 12, 14 సంవత్సరాల వయో విభాగంలో మంచిర్యాల ముల్కల గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 14 సంవత్సరాల విభాగంలో ఎ. అరుణ్ కుమార్, 12 సంవత్సరాల విభాగంలో జి. సాయి చరణ్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. హైదరాబాదులో జూలై 6న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచి శిక్షణ, పాఠశాల ప్రోత్సాహమే తమ విజయానికి కారణమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబర్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిడి కుమ్మరి శ్రీకాంత్, పిఇటి మారెపాక సాగర్ లను పాఠశాల ప్రిన్సిపాల్ కె. మోహన్, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ కె. మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రమేష్, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ పి. నాగేష్ అభినందించారు.

## పదవీ విరమణ పొందిన సర్వే అధికారికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/కాసిపేట:**సర్వే అధికారిగా బాధ్యతల్ని విజయవంతంగా నిర్వర్తించిన దుస్సా ప్రకాష్‌కు ఘనంగా సన్మానం చేశారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 గనిలో సర్వే అధికారిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన దుస్సా ప్రకాష్‌ను జూన్ 30న గని ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఐఎన్‌టియుసి యూనియన్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చింతం రవికిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుస్సా ప్రకాష్ గారు తన సేవా కాలంలో క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా అందరితో మెలిగి ప్రశంసలు పొందారు. ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితంలో ఒక దశ. ప్రతి ఉద్యోగి ఏదో రోజు ఈ దశను చేరుకుంటారు. ఆయనకు భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం కొనసాగాలని కోరుకుంటున్నామని తెలిపారు. దుస్సా ప్రకాష్‌కు అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సన్మానం చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, కుటుంబ సభ్యులు కూడా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాఢమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని వంకాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజారులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరె సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మ ణ్, ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.